

వాసుదేవరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రులు దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్, మాజీ ఎంపీ కవిత

## వాసుదేవరావుకు నివాళి

మరిపెడ : జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు చిన్నాన్న వాసుదేవరావు బీచురాజపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ మాలోత్ కవిత శనివారం వాసుదేవరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా..

**మాజీ మంత్రి దయాకర్‌రావు**

పెద్దవంగర, అక్టోబర్ 5 : ఆపదలో ఉన్న కార్యకర్తలకు అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త చిలుక ఎల్లమ్మ మృతిచెందగా, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించారు. నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో అందుబాటులో ఉంటానని, ఎవరూ అధైర్యపడొద్దన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, దేవస్థాన మాజీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, నాయకులు సుధీర్‌కుమార్, రాము, శ్రీనివాస్, వెంకన్న, భిక్షపతి, లక్ష్మయ్య, యూత్ మండల అధ్యక్షుడు హరీశ్‌యాదవ్ పాల్గొన్నారు.



వెంకటస్వామి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

## గడ్డం వెంకటస్వామి జయంతి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 5 : గడ్డం వెంకటస్వామి జయంతిని శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వెంకటస్వామి పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్ర, రాష్ట్రమంత్రిగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డీసీవో వెంకటేశ్వర్లు, సురేశ్, మరియన్న, విజయనిర్మల పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

**SHUTTERS FOR SALE**

★హనుమకొండ చౌరస్తా మహేంద్ర క్లాత్ షోరూం ప్రక్కన గల్లీలో SSN Reddy కాంప్లెక్స్ నందు 1st ఫ్లోర్‌లో 3 కమర్షియల్ షట్టర్స్ అమ్మకానికి కలవు. సంప్ర॥ సెల్: 8686778662.
NTW-326423

**HOUSE FOR SALE**

★కాకతీయ యూనివర్సిటీ దగ్గర్లో, Reliance Samrt Point కి సమీపంలో North East Facingలో గల G+1 ఇల్లు (221 Sq.yds) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 8985947319.
NTW-000

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**WANTED**

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331783-All

**DASARA OFFER**

★Invest 15 Lakhs and get Monthly Income 10,000/- for more details Contact: Dr. Financial Consultants. 8106826332, 9391665516.
NT-333073

**WANTED PLOTS**

★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720.
NT-336725-All

**PLOT FOR SALE**

★యాదగిరిగుట్ట, వంగపల్లిలో గేటెడ్ కమ్యూనిటీ యందు బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఓపెన్ ప్లాట్లు కలవు. రిసార్ట్స్, స్విమ్మింగ్ పూల్, పార్క్ అన్ని వసతులతో. Contact: 8106340199.
NT-333076

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

# ప్రమాదంలో పాకాల ఏరు బ్రిడ్జి

- నీటి ప్రవాహ ఉధృతికి పిల్లర్ల కింద పెద్ద గండి
- పట్టించుకోని అధికారులు

బయ్యారం, అక్టోబర్ 5 : బయ్యారం శివారులోని పాకాల ఏరు బ్రిడ్జికి ప్రమాదం పొంచి ఉన్నది. ఇటీవల కురిసిన భారీవర్షాలతో పాకాల ఏరు ఉప్పొంగి ప్రవహించింది. నీటి ప్రవాహం ఉధృతికి పాకాల ఏటి బ్రిడ్జి రెండు పిల్లర్ల కింద మట్టి కొట్టుకుపోయి పెద్ద గండి ఏర్పడింది. ఈ బ్రిడ్జిపై నుంచి ఇల్లందు, మహబూబాబాద్ ప్రధాన జాతీయ రహదారి ఉండడం, దీనిపై నుంచి నిత్యం భద్రాచలం, వరంగల్‌కు వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే, రోజులు గడుస్తున్నా గండి పూడ్చకపోవడంతో పిల్లర్లు కుంగి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు పిల్లర్ల కిందపడిన గండిని కాంక్రీట్‌తో పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.

బయ్యారం శివారులోని పాకాల ఏటి బ్రిడ్జి పిల్లర్ల కింద పడిన గండి

## పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

సమావేశంలో మాట్లాడుతున్న నాబార్డు ఏజీఎం చంద్రశేఖర్

తొర్రూరు, అక్టోబర్ 5 : రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర వచ్చేవిధంగా నాబార్డు కృషి చేస్తుందని నాబార్డు ఏజీఎం ఎల్ చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని చీకటాయపాలెం గ్రామంలో శనివారం నాబార్డు సహకారంతో స్పందన సర్వీస్ సొసైటీ నిర్వహిస్తున్న సమృద్ధి రైతు ఉత్పత్తిదారుల సంఘం ద్వారా ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల షాపును ఏవో శ్రీదేవితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా నాబార్డు చాలా కార్యక్రమాలు చేపట్టిందన్నారు. పంటలపై పురుగు మందులు పిచికారీ చేయడం కష్టతరంగా మారిందని, డ్రోన్ ద్వారా పంటలకు పిచికారీ చేసేలా ఆపరేటర్లకు శిక్షణ ఇప్పిస్తామన్నారు. సంఘంలో ఉన్న సభ్యులు ఆర్థికంగా ఎదగాలంటే నాబార్డు ద్వారా నిర్వహించే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పందన సర్వీస్ సొసైటీ కార్యదర్శి చొప్పరి సోమయ్య, సీఈవో లింగయ్య, ఆయిల్‌ఫెడ్ జిల్లా ఇన్‌చార్జి రాములు, పరశురాములు, నరేందర్, చీకటాయపాలెం డైరెక్టర్స్, రైతులు పాల్గొన్నారు.

## అమ్మవారికి మహారుద్రాభిషేకం

కేసముద్రం, అక్టోబర్ 5 : మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో వాసవీ మిత్ర మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం మహా రుద్రాభిషేకం నిర్వహించారు. 3వ రోజు దుర్గామాత కాత్యాయనీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పూజల్లో వాసవీ మిత్ర మండలి అధ్యక్షుడు చిలంచర్ల సతీశ్, సభ్యులు పాల్గొన్నారు.

రుద్రాభిషేకంలో పాల్గొన్న దంపతులు

## వన్యప్రాణి సంపదను పెంచుకోవాలి

గంగారం : అటవీ, వన్యప్రాణి సందపను పెంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మండల అటవీశాఖ రేంజర్ శ్రీనివాస్ అన్నారు. వన్యప్రాణి వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం అటవీశాఖ సిబ్బంది ర్యాలీ, మండల ప్రధాన కూడలి సెంటర్‌లో మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. వన్యప్రాణులకు హాని తలపెడితే శాఖా పరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో సతీశ్, బీట్ ఆఫీసర్లు, సెక్షన్ అధికారులు, బేస్‌క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

గంగారం సెంటర్‌లో మానవహారం చేపట్టిన అటవీశాఖ సిబ్బంది

## ఏకలవ్య శిలాఫలకం ధ్వంసం

ధ్వంసమైన శిలాఫలకం

గూడూరు, అక్టోబర్ 5 : మండలకేంద్రంలో కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏకలవ్య పాఠశాల శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. పాఠశాల నిర్మాణానికి సంబంధించి భూమి కొంతమంది స్థానిక గిరిజన రైతుల ఆధీనంలో ఉండేది. గిరిజన రైతులు తమ భూమిలో ఏకలవ్య పాఠశాలను నిర్మించొద్దని గతంలో ఆందోళన చేయడమే కాకుండా కోర్టును సైతం ఆశ్రయించారు. ఈ క్రమంలో శిలాఫలకం, పాఠశాల నిర్మాణం కోసం తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షెడ్డు ధ్వంసమవడం చర్చనీయంగా మారింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏకలవ్య పాఠశాలకు శంకుస్థాపన చేసింది.

ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కనకయ్య

## ఆలయ అభివృద్ధికి సహకరించాలి

**ఎమ్మెల్యే కోరం కనకయ్య**

గార్ల : మండలంలోని మర్రిగూడెం వేట వేంకటేశ్వస్వామి ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకురావాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. శనివారం ఆయన ఆలయ ప్రాంగణంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ కరపత్రాన్ని విష్కరించారు. దేవాలయ కార్య నిర్వహణ అధికారి సమత, అర్చకులు ఎమ్మెల్యేను సన్మానించి, బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేట వేంకటేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధికి తనశక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మండల అధ్యక్షుడు రామారావు, సొసైటీ డైరెక్టర్ ప్రవీణ్, రాముగౌడ్, రమేశ్‌బాబు, ఉపేందర్ పాల్గొన్నారు.

**పైపులైన్ల కోసం శంకుస్థాపన**

బయ్యారం, అక్టోబర్ 3 : మండలంలో పైపులైన్ల నిర్మాణం కోసం రూ. 5 లక్షలతో ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం శంకుస్థాపన చేశారు. కుమ్రంభీ కాలనీలో నీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతుండడంతో ఇటీవల అక్కడి స్థానికులు ఎమ్మెల్యేకు విన్నవించగా నిధులు మంజూరు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్, వీరభద్రం, రామ్మూర్తి, సతీశ్, బాలరాజు, రామయ్య, ఉపేందర్ పాల్గొన్నారు.

## బియ్యం లారీ వెనుక సూత్రధారులు ఎవరో?

**ఐదు రోజులుగా పోలీస్ స్టేషన్‌లోనే లారీ**

పోలీస్ స్టేషన్‌లోఉన్న పీడీఎస్ బియ్యం లారీ

నర్సింహులపేట, అక్టోబర్ 5: ప్రభుత్వం పేద ప్రజలకు అందించే పీడీఎస్ బియ్యాన్ని కొందరు అక్రమార్కులు బ్లాక్ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. టాస్క్‌ఫోర్స్ అధికారులు రైస్ మిల్లులపై దాడులు చేయడం.., నిల్వల్లో తేడాలు వస్తుండడంతో అధికారులకు లెక్కలు చూపేందుకు నేరుగా రేషన్ డీలర్ల నుంచి బియ్యం తరలిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీనికి తోడు మండల కేంద్రంలోని ఓ మిల్లు యాజమాని నేరుగా డీలర్ల నుంచి బియ్యం తరలిస్తున్నారని, దీనికి కొంతమంది నాయకులు, అధికారుల అండ ఉన్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. గత నెల 30న రాత్రి మండలంలో పట్టుకున్న బియ్యం లారీ వెనుక సూత్రధారులు ఎవరు ఉన్నారోనని మండల ప్రజలు వివిధ రకాలుగా చర్చించుకుంటున్నారు. సూత్రధారులు బయటికి వస్తేగాని కానీ అసలు విషయం తెలుస్తుందంటున్నారు.

## దొరవారి తిమ్మాపురాన్ని సందర్శించిన ఆర్డీవో

గూడూరు, అక్టోబర్ 5 : మండలంలోని అటవీప్రాంతంలో ఉన్న దొరవారి తిమ్మాపురం గ్రామాన్ని ఆర్డీవో అలివేలు, తహసీల్దార్ శ్వేత శనివారం సందర్శించారు. గ్రామస్తుల కోరిక మేరకు గ్రామంలో పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయడానికి ఉన్న సౌకర్యాలను పరిశీలించేందుకు ఆర్డీవోతో కలిసి రెవెన్యూ అధికారులు గ్రామానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆర్డీవోకు గ్రామస్తులు తమ సమస్యలను విన్నవించుకున్నారు. గ్రామంలో 28 కుటుంబాలు, 120 మందికిపైగా జనాభా ఉన్నారని, కనీస సౌకర్యాలు కల్పించాలని, శిథిలావస్థలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రానికి మరమ్మతు చేయించాలని కోరారు. ఓటు హక్కు వినియోగించుకోవడం ఇబ్బందిగా ఉందని గ్రామంలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామానికి సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో ఆర్డీవో ట్రాక్టర్‌లో వాగులు, వంకలు దాటుకుంటూ గ్రామానికి వెళ్లడం విశేషం.

దొరవారి తిమ్మాపురానికి ట్రాక్టర్‌లో వెళ్తున్న ఆర్డీవో అలివేలు,రెవెన్యూ అధికారులు

బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న వైద్య సిబ్బంది

తొర్రూరు: ప్రభుత్వ జూనియర్ కళాశాలో బతుకమ్మలతో అధ్యాపకులు, విద్యార్థులు

## ఊరూరా బతుకమ్మ వేడుకలు

తొర్రూరు, అక్టోబర్ 5 : డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడకలను ఘనంగా నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థినులు తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి కోలాటమాడారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణ, సువర్ణ, అన్నపూర్ణ, ఉప్పలయ్య, నర్సయ్య, మల్లయ్య, శివరామకృష్ణ, అనిత, రాజేశ్, అలీ, హనుమానాయక్ పాల్గొన్నారు.

**ప్రభుత్వ దవాఖానలో..**

గార్ల : మండల కేంద్రంలోని కమ్యూనిటీహెల్త్ సెంటర్‌లో శనివారం బతుకమ్మ వేడుకలను ఘనం గా నిర్వహించారు. తీరొక్క పూలతో వైద్యసిబ్బంది బతుకమ్మలను పేర్చి ఆవరణలో కోలాటమాడారు. ఈ కార్యక్రమంలో హెడ్ నర్సు స్వాతి, ఫార్మాసిస్ట్ జ్యోతి, వైద్య సిబ్బంది రమ, సబిత, సరిత, పుష్పలత, శాంత, సరోజ పాల్గొన్నారు.

## సదరం స్లాట్ బుకింగ్ చేసుకోవాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్5 : జిల్లాలోని ఈ నెల 9 నుంచి నిర్వహించనున్న సదరం క్యాంపులను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ మధుసూదన్‌రాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9న సదరం సర్టిఫికెట్ల కాల పరిమితి అయిపోయిన వారు, 30న కొత్తగా కావాల్సిన వారు స్లాట్ బుకింగ్ చేసుకోవాలన్నారు. మెడికల్ క్యాంపునకు హాజరు కావాలంటే తప్పనిసరిగా మీ సేవలో దరఖాస్తు చేసుకున్న రసీదు ఉండాలన్నారు.

## దళితులకు సమన్యాయం కల్పించాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 5 : దళితులకు అన్ని రంగాల్లో సమన్యాయం కల్పించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులు, దళితమహిళపై దాడులు పెరిగిపోయాయన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చి పేదలకు రిజర్వేషన్ లేకుండా చేసే ప్రయత్నం జరుగుతున్నదని, దళితులు ఐక్యంగా ఉండి తమ హక్కులను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, యాకయ్య, సురేందర్, నరేశ్, స్వరూప, శంకర్ పాల్గొన్నారు.

## జంక్షన్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 5 : మున్సిపాలిటీ పరిధిలోని మూడుకొట్ల జంక్షన్ అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బీ అజయ్‌సారథి అన్నారు. శనివారం ఆయన మున్సిపల్ కమిషనర్ రవీందర్‌తో కలిసి కాలనీలను సందర్శించి మాట్లాడారు. అడ్వకేట్ కాలనీలోని జియోటవర్ వల్ల పరిసర కాలనీల ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఆ టవర్‌ను తక్షణమే తొలగించాలని కోరారు. కాలనీలో సీసీ రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో నవీన్, రమేశ్, వీరన్న, ప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## చుక్కల ఉదయ్ చందర్‌కు నివాళి

మహబూబాబాద్ రూరల్ : పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉదయ్‌చందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెం దారు. శనివారం టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొండపల్లి రామచందర్‌రావు ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హరికిషన్, సుబ్బరావు, కిషన్, మంగీలాల్ పాల్గొన్నారు.

## సీపీఎం పట్టణ కార్యదర్శిగా నవాబ్

డోర్నకల్, అక్టోబర్ 5 : సీపీఎం పార్టీ పట్టణ శాఖ 11వ మహాసభ శనివారం డోర్నకల్‌లోని అశోక్ భవన్‌లో జరిగింది. పట్టణ కార్యదర్శిగా ఎండీ నవాబ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యుడు శెట్టి వెంకన్న, మండల కార్యదర్శి ఉప్పెనపల్లి శ్రీనివాస్, మండల నాయకులు బొమ్మన అశోక్, దాసరి మల్లేశం, నక్క సైదులు పాల్గొన్నారు.

## రఘునాథ్‌రెడ్డికి డాక్టరేట్

తొర్రూరు : డివిజన్ కేంద్రానికి చెందిన యలక రఘునాథ్‌రెడ్డి మధ్య ప్రదేశ్ రాష్ట్రం భోపాల్‌లోని మానస సరోవర్ గ్లోబల్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. ఎడ్యుకేషన్ విభాగంలో డాక్టర్ రాజ్‌కిషోర్ పాఠక్ పర్యవేక్షణలో ఫీహెచ్‌డీ పూర్తి చేశారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ చేతుల మీదుగా పట్టా అందుకున్నారు. ప్రస్తుతం ఆయన మండలంలోని డీఆర్ఎస్ బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్నారు.

## హామీల అమలులో ప్రభుత్వం విఫలం

**సీపీఎం జిల్లా కార్యదర్శి రాజన్న**

నెల్లికుదురు : హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని సీపీఎం జిల్లా కార్యదర్శి గుణగంటి రాజన్న అన్నారు. మండలంలోని నైనాల గ్రామంలో శనివారం జరిగిన మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అమలు చేయలేదని ఆరోపించారు. అలాగే రైతుబంధు వేయకుండా అన్నదాతలను అరిగోస పెడుతున్నదన్నారు. మహిళలు నెలకు రూ.2500 ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు, నాయకులు పెరుమాండ్ల బాబుగౌడ్, ఇస్సంపల్లి సైదులు, తోట నర్సయ్య, రామరాజు, సమ్మయ్య, యాకయ్య, వెంకన్న, పుల్లయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న చాగంటి ప్రభాకర్

## రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 5 : ప్రస్తుత డీఎస్సీ నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు సంబంధించి రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ నిబంధనలు పాటించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి ప్రభాకర్ అన్నారు. శనివారం ఆయన పట్టణంలోని ఫాతిమా స్కూల్‌లో డీఎస్సీ సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను సందర్శించి మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు చట్ట ప్రకారం అన్ని అవకాశాలు దక్కేలా అధికారులు చూడాలన్నారు. తెలంగాణలో ఈడబ్ల్యూఎస్ కోటా వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని, రిజర్వేషన్ కోటాను 10 నుంచి 3 శాతానికి తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్నంది రామయ్య, మాలోత్ శివ, భద్రు, భాస్కర్, సర్దార్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేలకొరిగిన మిరప పంట

దంతాలపల్లి, అక్టోబర్ 5 : మండలంలో శనివారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. పంటలు ధ్వంసమయ్యాయి. దొనకొండలో చేతికొచ్చిన పంటలు నేలకొరిగాయి. గ్రామానికి చెందిన రైతు కోడి సైదులు రెండు ఎకరాల్లో మిరప పంట వేశాడు. ఇప్పటి వరకు పెట్టుబడిగా రూ. లక్షా60వేలు ఖర్చు చేశాడు. గాలివాన కు మిరుప పంట మొత్తం నేలకొరగడంతో రైతు బోరున విలపిస్తున్నాడు.

దొనకొండ గ్రామంలో గాలివానకు నేలకొరిగిన మిరుప పంట

## పేదలకు సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 5 : నిరుపేదలకు సౌకర్యాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు సమ్మెల రాజమౌళి అన్నారు. శనివారం పట్టణకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో మోదీ ప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేకంగా పాలన కొనసాగిస్తున్నదని, దేశంలో మత కలహాలను సృష్టిస్తున్నదన్నారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతూ పేదలను ఆకలికి చంపుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, హేమానాయక్, సురేశ్, రేణుక, రషీద్, తదితరులు పాల్గొన్నారు.